శ్రీనునాయక్ అకాలమృతి బాధాకరం

- కానిస్టేబుల్ అంతక్రియలకు హాజరైన ఎస్పీ

శ్రీనివాస్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

అచ్చంపేటరూరల్, ఆగస్టు 20 : రోడ్డు ప్రమాదంలో పోలీస్ కానిస్టేబుల్ అకాలమరణం బాధాకరమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్ అన్నారు. డిపార్ట్‌మెంట్ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. మంగళవారం అచ్చంపేటలో కానిస్టేబుల్ శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం అధికార లాంచనాలతో తండాలో శ్రీనివాస్ దహన సంస్కారాలను నిర్వహించారు. అచ్చంపేట మున్సిఫ్ కోర్టుజడ్జి విజయకుమార్ హాజరై కుటుంబాన్ని ఓదార్చారు. దోమలపెంటలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ సోమవారం తిరుగు ప్రయాణంలో తనద్విచక్ర వాహనంపై ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకునే తరుణంలో ప్రమాదమైంది. హెల్మెట్ లేకపోవడంతోనే శ్రీనివాస్ ప్రాణాలు కోల్పోయారని హెల్మెట్ ఉండి ఉంటే ప్రాణాలు దక్కేవని గ్రామస్థులు వాపోయారు.

రుణమాఫీలో తీవ్ర అన్యాయం

వంగూరు, ఆగస్టు 20 : ఒకే దఫాల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పి రైతులను మోసం చేశారని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వేనెపల్లి గణేశ్‌రావు మంగళవారం ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులకు కేవలం 40శాతం వారికి మాత్రమే మాఫీ జరిగిందని, మిగిలిన రైతులకు అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నపెద్దలు మాట్లాడినట్లు వంద శాతం రైతులకు మాఫీ జరగలేదన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని ప్రభుత్వం బీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలకు సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వారిచ్చిన రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయకపోతే ఈ నెల22న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దెత్తునా రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేస్తామన్నారు.

దుబ్బతండా వర్షం కోసం పూజలు

దుబ్బతండాలో పూజలు చేస్తున్న తాండవాసులు

వెల్దండ, ఆగస్టు 20 : మండల పరిధిలోని దుబ్బతండా మంగళవారం వర్షం కోసం తండావాసులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు పెట్టారు. అంతట వర్షం పడుతుంది తాండలో వర్షం రావడం లేదని గ్రామప్రజలు పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని దేవుళ్ళను వేడున్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివరాం, డాక్టర్ చంద్రసింగ్, జర్పుల శ్రీను, కిషన్, పవన్, గోపాల్, రేఖ్యా తదితరులు ఉన్నారు.

రైతన్నలను దగా చేస్తున్న ప్రభుత్వం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల, ఆగస్టు 20 : మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తూ మోసం చేస్తుందని మండల బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మంగళవారం ఉప్పునుంతలలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదట రైతు రుణమాఫీ రూ.2లక్షలు చేస్తామని రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేస్తూ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన గాని ఇప్పటికీ రూ.2లక్షల రుణమాఫీ రాష్ట్రంలో సగం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు లేదని కుంటిసాకులు చెబుతూ అమాయక రైతులను నిత్యం బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారన్నారు.ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారన్నారు. సమావేశంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి,శ్రీను, తిర్పతయ్యయాదవ్, సంతోష్ రెడ్డి, చిన్నజంగయ్య, సుధాకర్, బాలస్వామి, నవీన్, వెంకటయ్య, మహేష్, పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

వంటలను పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 20 : పెద్దకొత్తపల్లిలో గురుకులపాఠశాలను బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన వంటలను, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. సీజనల్ వ్యాధుల ప్రభలే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని సూచించారు. వంటలు చేసే సమయంలో శుభ్రత పాటించాలని సూచించారు. రాత్రివేళల్లో విద్యార్థులు అనారోగ్యానికి గురైతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయ్‌కుమార్, రోహిత్, సీహెచ్‌వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు ప్రత్యేక డ్రైవ్

లింగాల, ఆగస్టు 20 : మండలంలోని ఎర్రపెంట, పద్మన్నపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో మంగళవారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణకు లింగాల సీహెచ్‌సీ పోగ్రాం అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిచే ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఇటివల చెన్నంపల్లిలో వ్యాధులు ప్రబలడంతో ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగీ తదితర రోగాల భారినపడి ఇబ్బందులు పడ్డారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో..

భారీ వర్షం

- పొంగి ప్రవహించిన వాగులు
- నిలిచిన రాకపోకలు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు
- నీటమునిగిన పంటపొలాలు

కొలాపూర్‌లో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

తిమ్మాజిపేట, ఆగస్టు 20 : మండలంలో మంగళవారం ఉదయం భారీవర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి కుండపోతగా పడిన వర్షంతో మండలంలోని చాలా గ్రామాల్లో చెరువులు నిండాయి. ఉదయం 4.30కి ప్రారంభైన వర్షం 8 గంటల దాక పడింది. దీంతో చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి. తిమ్మాజిపేటలో నాలుగు చెరువులు పూర్తిగానిండి అలుగులు పారుతున్నాయి. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌గోడ కూలడంతో నీళ్లు ఇండ్లలోకి వచ్చాయి. గొరిటలో రోడ్డుపై నీరుపారడంతో రోడ్డు దెబ్బతింది. గుమ్మకొండ, ఎదిరేపల్లి, ఇప్పలపల్లి, గొరిట, చేగుంట గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండిపోయాయి. మండలంలో 7.9సెం.మీ., వర్షం నమోదైనట్లు తాసీల్దార్ మోహన్ తెలిపారు.

పాలమూరు కాలువ వద్ద జలపాతం

మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షం జలపాతాన్ని సృష్టించింది. మండలంలోని గుమ్మకొండ గ్రామ సమీపంలో పాలమూరు-రంగారెడ్డి పథకంలో భాగంగా తవ్విన ప్రధానకాలువ వద్ద పై నుంచి వస్తున్న నీరు కాల్వలోకి జారుతున్న సందర్భంగా జలపాతం ఆవిష్కృతమైంది. దృశ్యం కనువిందు చేస్తుండటంతో పెద్దసంఖ్యలో యువకులు వచ్చిఅక్కడ సెల్ఫీలు దిగుతున్నారు.

తాడూరులో వర్షం

తాడూరు, ఆగస్టు 20 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం రాత్రినుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వివిధగ్రామాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని ఐతోల్ నుంచి సిర్సవాడ గ్రామానికి వెళ్లే ప్రధానరహదారి కల్వర్టు దగ్గర పెద్దఎత్తున వర్షపునీరు ఉధృతంగా రావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అదేవిధంగా నాగుదేవ్‌పల్లి నుంచి ఆకునెల్లికుదురు, మేడిపూర్ నుంచి అల్లాపూర్, గుట్టలపల్లి నుంచి పొల్మూరు, చర్లఇటిక్యాల నుంచి ఎండబెట్ల గ్రామాల మీదుగా వెళ్లే ప్రధాన రహదారుల వద్ద నీరు వ్యవసాయ పొలాల నుంచి వరదరావడంతో కల్వర్ట్‌ల దగ్గర ఇబ్బందులు ఏర్పడ్డాయి. రైతులు తమపొలాల్లో మంగళవారం ఉదయం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మిరపనారు నాటడం, పత్తి ఇతర పంటలకు ఎరువులు వేయడంలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బిజినేపల్లిలో భారీ వర్షం

బిజినేపల్లి, ఆగస్టు 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు నీటితో కళకళలాడాయి. అంతేకాకుండా పంటపొలాలు నీటమునిగాయి. ప్రధానంగా బిజినేపల్లి నుంచి హైదరాబాద్ వెళ్లేరహదారిపై నీరు పారింది. కొన్నిరోజుల క్రితమేనాటిన వరిపొలాలు నీటమునిగాయి. ఒక్కసారిగా వర్షంరావడంతో చిన్నచిన్నకుంటలు, చెరువుల్లోనీ నీరుచేరింది. పెద్దచెరువైన పాలెం చెరువులోకి సైతం నీరు చేరుతోంది.

సిర్సవాడ-పాపగల్ రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

కొల్లాపూర్‌లో 136.8మి.మీ. వర్షపాతం

కొల్లాపూర్, ఆగస్టు 20 : కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కోడేరు మండలాల పరిధిలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు ఓ మోస్తారు వర్షం కురిసింది. కొల్లాపూర్ మండలంలోని 60.4, పెంట్లవెల్లి మండల పరిధిలో 42.6మి.మీ, కోడేరు మండలంలోని 23.4, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో 10.4 మి.మీ., కొల్లాపూర్ పరిధిలోని నాల్గు మండలాల పరిధిలో 136.8 శాతం వర్షపాతం నమోదైంది. మండల పరిధిలోని చెన్నంపల్లి, రామాపురం గ్రామాల శివారులో కురిసిన భారీ వర్షానికి 28 మంది రైతులకు చెందిన 35 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకు వరిగింది. దీంతో డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్ రవి, ఏఈవో సుధారాణిలు నష్టపోయిన పంటలను పరిశీలించారు.

తిమ్మాజీపేట: గుమ్మకొండ వద్ద జలపాతం వద్ద యువకులు

బిజినేపల్లి-జడ్చర్ల రహదారిపై పారుతున్న వర్షపునీరు

బిజినేపల్లిలో నీటమునిగిన వరిపంట

పాలెం చెరువులోకి వర్షపునీరు

తిమ్మాజిపేటలో నిండిన ఊరచెరువు

సర్వేచేసి ఓటరుజాబితా సవరణ చేయాలి

- కలెక్టర్ సంతోశ్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 20 : జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి వచ్చే అక్టోబర్ 18వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సంతోశ్ సూచించారు. మంగళవారం సమీకృత కార్యాలయ సముదాయ మందిరంలో కలెక్టర్ బూత్‌స్థాయి అధికారుల, సూపర్‌వైజర్లు, రెవెన్యూ అధికారులకు ఓటర్ల జాబితా సవరణపై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో 793పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ప్రస్తుతం ఓటరుజాబితాలో పార్లమెంట్ ఎన్నికల ప్రకారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు నియోజకవర్గాల పరిధిలో 7,23,286 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. 2025 జనవరి 1వ తేదీ నాటికీ 18ఏండ్లు పూర్తిచేసుకున్న యువతీ యువకులకు ఓటు హక్కుల కల్పించాల్సిన బాధ్యత బూత్‌స్థాయి అధికారులపై ఉందని తెలిపారు. ఓటరు జాబితా సవరణకు ఇంటింటి సర్వేను చేపట్టాల్సిన ప్రత్యేకటరు జాబితా సవరణపై సూచనలు చేశారు. వచ్చే అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరగుతుందని తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలను నవంబర్ 28వ తేదీ వరకు స్వీకరించాలని, వాటిని డిసెంబర్ 24లోపు పరిష్కరించాలని తెలిపారు. వచ్చే 2025 జనవరి 6వ తేదీ నాటికి తుది ఓటరుజాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ సీతారామారావు, స్త్రీశిశు సంక్షేమ శాఖాధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ రావు, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ డీటీ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోశ్

వచ్చేఐదురోజులు అప్రమత్తంగా ఉండాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 20 : భారీవర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. రానున్న ఐదు రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం రాష్ట్రంలో భారీవర్షాలు, ఎల్ఆర్ఎస్, ధరణిలో మార్పులు, నూతన డ్రాఫ్ట్ ధరణి చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణపై జిల్లా కలెక్టర్లతో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తినష్టం వంటివి వాటిల్లకుండా చూడాలని సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగడా రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే, వర్షప్రభావిత ప్రాంతాల నుంచి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డీపీవోలను ఆదేశించారు. ధరణి, ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కొత్త రెవెన్యూ యాక్టు జిల్లాలోని మేధావులు రెవెన్యూ పరమైన ప్రముఖులతో ఈనెల 23వ తేదీన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 20 : మండలంలోని తర్నికల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వర్కాల ఎల్లమ్మ కుటుంబానికి మిషన్ భగీరథ రాష్ట్ర వైస్‌చైర్మన్ మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం గ్రామానికి చెందిన నాయకులు ఎల్లమ్మ మృతి విషయాన్ని దృష్టికి తీసుకురావడంతో కుటుంబానికి ఆర్థికసాయం అందించి భరోసాను కల్పించారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, సురేశ్ గౌడ్, రుక్నుద్దీన్, వెంకటరత్నం, పరుశురాములు, తిరుపతయ్య, కృష్ణ, అర్జున్, లక్ష్మయ్య ఉన్నారు.

డీ64 కాల్వ నష్టపరిహారం అందించాలి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 20 : కల్వకుర్తి మండలం తర్నికల్-శ్రీరామ్‌నగర్ గుండా వెళ్తున్న కేఎల్ఐ డీ64 భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం వెంటనే ఇప్పించాలని పీఏసీసీఎస్ వైస్‌చైర్మన్ శ్యాం సుందర్, రైతులు చంద్రమౌళి, శ్రీశైలం, శ్రీనివాసులు మంగళవారం రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

లింగాల, ఆగస్టు 20 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో రోడ్డుకిరువైపుల, ఇండ్లమధ్యలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్, ఎంపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కోడేరు ఎంఈవోగా భాస్కర్‌రెడ్డి

ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రెడ్డి

కోడేరు ఆగస్టు 20 : కోడేరు మండల విద్యాధికారి (ఎంఈవో)గా భాస్కర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బిజినేపల్లి ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో కోడేరు మండలానికి డీఈవో గోవిందరాజులు ఇంఛార్జీ ఎంఈవోగా బాధ్యతలు కొనసాగించారు. భాస్కర్‌రెడ్డి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కాంప్లెక్స్ హెచ్ఎం సీఆర్‌పీలు ఎంఆర్‌సీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

కేజీబీవీలో వైద్యశిబిరం

అమ్రాబాద్, ఆగస్టు 20 : పదర మండలంలోని రాయలగండి కేజీబీవీ పాఠశాలను పదర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు సుధాకర్ మంగళవారం సందర్శించి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి జలుబు, దగ్గు, జ్వరం ఉన్న వారికి మందులను అందజేశారు.అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ అంజలి, హెల్త్‌అసిస్టెంట్ మల్లయ్య పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కుంటుపడుతున్న కల్వకుర్తి అభివృద్ధి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 20 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని కల్వకుర్తి పట్టణ బీజేపీ ఉపాధ్యక్షు డు బాబిదేవ్ ఆరోపించారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ నాయకులు అభివృద్ధికి సంబంధించి ప్రతివిషయంలో జోక్యం కలగజేసుకుని ఆటంకపరుస్తున్నారని విమర్శించారు. పట్టణంలో పలు కాలనీలలో చెత్తబండి రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో బీజేపీనాయకులు వివేకానంద, శశిగౌడ్, లక్ష్మీనర్సింహ తదితరులు ఉన్నారు.

డెంగీపై అవగాహన

బిజినేపల్లి, ఆగస్టు 20 : మండలంలోని గౌరారం గ్రామంలో పాఠశాలలో లట్టుపల్లి వైద్యబృందం డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్‌అలోచన మాట్లాడుతూ జ్వరాలపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఇందు కోసం ఇంటిపరిసరాల్లో శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో శశికళ, బాలమణి, అబ్దుల్‌సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కడీలు విరగ్గొట్టిన వారిపై కేసు నమోదు

తిమ్మాజిపేట, ఆగస్టు 20 : మండలంలోని బావాజీపల్లిలో పొలంచుట్టూ కడీలను విరగ్గొట్టారని యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు నాగర్‌కర్నూల్‌లో ఉంటున్న విజయలక్ష్మికి బావాజీపల్లిలో వంశపారపర్యంగా భూమి ఉన్నట్లు తెలిపారు. ఇటీవల సర్వేనిర్వహించి కడీలు పాతగా, కొందరు వాటిని విరగ్గొట్టారని, దీంతో పాటు అక్రమంగా వరినాట్లు వేస్తున్నట్లు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సమగ్ర కులగణన నిర్వహించాలి

బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్

కల్వకుర్తి, అగస్టు 20 : సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంపొందించాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో బీసీ మహాసభ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ నాగులవేణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని, ప్రతి సంవత్సరం బీసీ అభ్యున్నతికి రూ.20వేల కోట్లు కేటాయించాలని తీర్మానాలు చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న బీసీ సంఘాల నాయకులు

బోనమెత్తిన తిమ్మాజిపేట

తిమ్మాజిపేట, ఆగస్టు 20 : మండలంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఎదిరేపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో పండగను జరుపుకొన్నారు. గ్రామాల్లో బొడ్రాయి వద్ద పూజలను నిర్వహించిన అనంతరం పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లారు. ఆటా పాటలు, బొడ్డెమ్మలతో ఊరేగింపు నిర్వహించారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 20 : మండలంలోని బిజినేపల్లి, పోలేపల్లి, పాలెం, శాయిన్‌పల్లి, ఖానాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామ శివార్లలోని పోచమ్మ ఆలయం వద్ద నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బిజినేపల్లిలో బోనాలు నిర్వహిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేటలో ...

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 20 : మండలంలోని నక్కలపల్లిలో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మదేవాలయం వద్దకు మహిళలు బోనాలతో వెళ్ళి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.